క్లుప్తంగా

చెక్కుల పంపిణీ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీపుర, సారథినగర్‌లకు చెందిన లబ్ధిదారులు జెట్ట ఎల్లయ్యకు రూ.38వేలు, మేకల సంధ్యకు రూ.20 వేలు, చీర వెంకటయ్యకు రూ.21వేల చొప్పున మంగళవారం కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాయకులు భాస్కర్, కొమురయ్య, నాగేశ్వరరావు, కృష్ణయ్య, నాగేశ్వరరావు, రామకృష్ణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల కట్టడిపై అవగాహన

నేలకొండపల్లి: మండలంలోని నాచేపల్లిలో మంగళవారం నాట్కో ఆధ్వర్యాన వరికి సోకే తెగుళ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాట్కో రీజనల్ మేనేజర్ నరసింహారెడ్డి తెగుళ్ల నివారణకు చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. గ్లాంజ్ అనే శిలీంద్ర నాశి ఉపయోగించి పంట దిగుబడి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఓబులేస్, రవితేజ, ధీరావత్ రాధాకృష్ణమూర్తి తో పాటు రైతులు పాల్గొన్నారు.

రేపటి వరకు రుద్రాక్షల ప్రదర్శన


రుద్రాక్షలు, కరంగళిమాలలతో నిర్వాహకుడు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని బైపాస్‌రోడ్డులో ఉన్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న నేపాల్ రుద్రాక్ష, కరంగళి మాలల ప్రదర్శన ఈ నెల 25 వరకు ఉంటుందని నిర్వాహకులు డాక్టర్ దుర్గ ప్రసాద్ తెలిపారు. పుట్టిన తేదీ ప్రకారం జాతకం చెప్పడంతో పాటు దానికి అనుగుణంగా రుద్రాక్ష ఇస్తామని చెప్పారు. తమ వద్ద సిద్ధిమాలలు, ఏకముఖి రుద్రాక్ష నుంచి 21 ముఖముల రుద్రాక్షలు, కరంగళి మాల, జాతిరత్నాలు ఉన్నాయన్నారు. జన్మ రాశి, జన్మ నక్షత్రాలను బట్టి వివిధ పట్టణాలలో 4, 5 రోజుల ప్రదర్శన నిర్వహించి రుద్రాక్షలు, కరంగళిమాలల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

అంబులెన్స్ ప్రారంభం

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం నేత్ర నిధి సమకూర్చిన ఉచిత అంబులెన్స్ వాహనాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎం.నరేందర్ మంగళవారం ప్రారంభించారు. మార్చురీ నుంచి నిరుపేద కుటుంబాల మృతదేహాలను తరలించేందుకు ఉచిత సర్వీస్ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ రాంబాబు, జిల్లా అంధత్వ నివారణ సంఘం ప్రోగ్రాం ఆఫీసర్ ఈట రామునాయక్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ కె.రాజేశ్వరావు, ఖమ్మం నేత్రనిధి సభ్యులు ఈట రాఘవరెడ్డి, పద్మనాభం, కల్వకుంట్ల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ఖమ్మం సహకారనగర్: ఖజనా శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్, మహబూబాబాద్ జిల్లా ట్రెజరీ ఆఫీసర్ వెంటపల్లి సత్యనారాయణ రచించిన ఖజనాలో కళాకారులు అనే గ్రంథాన్ని మంగళవారం హైదరాబాద్‌లో ట్రెజరీ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ కేఎస్ఆర్‌సీ మూర్తి ఆవిష్కరించిచారు. అనంతరం ట్రెజరీ డీడీ సత్యనారాయణను సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా టీజీఓ కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరీ అధికారులు, నాయకులు సుధీర్‌బాబు, షాబుద్దీన్, నరసింహచారి, పర్వతాలు, రాజగోపాలచారి, బాణోతు దస్రు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే

తిరుమలాయపాలెం: మండలంలోని ఎదుళ్లచెరువులో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా మంగళవారం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిరక్షరాస్యులు, నిరుద్యోగిత కారణాలపై సర్వే నిర్వహించారు. వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై వివరించి గ్రామంలోని రోడ్ల వెంట చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ నారాయణరావు, రూపాదేవి, కార్తికేయ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోతే నవంబర్ 14న ఢిల్లీలో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్, హైదరాబాద్ కార్యదర్శి పోల్‌రెడ్డి తెలిపారు. ఖమ్మంలోని సంఘం కార్యాయంలో మంగళవారం జరిగిన జిల్లా కౌన్సిల్‌లో వారు మాట్లాడారు. టెట్ సహా అన్ని సమస్యలు పరిష్కరించకపోతే భారీ ప్రదర్శన ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్డా ప్రసాదరావు, కరామత్ అలీతో పాటు శ్రీధర్‌బాబు, జానకీరాణి, మాలిని తదితరులు పాల్గొన్నారు.

మస్త్ ట్రాఫిక్..


వైరా రోడ్డులో ఇష్టారాజ్యంగా పార్క్ చేసిన వాహనాలు

నగరంలో పార్కింగ్ స్థలాలు కరువు

- రోడ్లవెంటే వాహనాల నిలిపివేత
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పలువురి డిమాండ్

ఖమ్మం మయూరిసెంటర్: నగరంలోని ప్రధాన ప్రాంతాలు ట్రాఫిక్ చక్రవ్యూహంలో బంధీగా మారుతున్నాయి. పలు వాణిజ్య, వ్యాపార సముదాయాలు,విద్యా సంస్థలు, ఆస్పత్రులు ఉండడంతో వీటి సందర్శనకువచ్చేవారితో పాటువాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రత్యేక పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ప్రధాన రహదారుల పక్కనే వాహనాలను నిలుపుతున్నారు. దీంతో అటు వైపుగా వెళ్లే వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రధాన ప్రాంతాల్లోనే..

నగరంలోని మయూరిసెంటర్, బస్టాండ్ రోడ్డు, వైరా రోడ్డు, కమాన్‌బజార్, కస్బాబజార్, ఆర్డీఓ కార్యాలయం నుంచి సరితా క్లీనిక్ రోడ్డు, జెడ్పీ సెంటర్, ఇల్లెందు క్రాస్‌రోడ్డు వంటి ప్రాంతాలు ఎప్పుడూ రద్దీగా ఉంటాయి. ఈ ప్రాంతాల్లో వాణిజ్య, వ్యాపార సముదాయాలు, విద్యా సంస్థలు, ఆస్పత్రులు ఉండడంతో వాటిని సందర్శించే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ప్రజలు తమ పనుల నిమిత్తం వాహనాలతో ఈ ప్రాంతాలకు చేరుకుని ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ రోడ్డు పక్కనే పార్క్ చేస్తున్నారు. దీంతో ఆ దారిలో వెళ్లే వాహనాలకు, ప్రజలకు మార్గం సగంవరకు మూసుకుపోయి ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయి.కొన్ని కొన్ని సందర్భాల్లోచిన్నపాటి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అత్యవసర సేవల వాహనాలైన అంబులెన్స్‌లు కూడా సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నాయి.

ఇప్పుడు మేల్కొంటేనే..

నగరంలో రోజురోజుకు రద్దీ పెరుగుతుండడంతో వాహనాల పార్కింగ్‌కు స్థలాలు కరువయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. వైరా రోడ్డుకు ఇరువైపుల ఆస్పత్రులు, ఇతర వ్యాపార సముదాయాలకు సెల్లార్లు ఉన్నా వాటిని పార్కింగ్‌కు పూర్తిస్థాయిలో వినియోగించకపోవడంతో ఇబ్బందులు మరింత పెరిగాయి. అధికారులు త్వరగా మేల్కొని ప్రభుత్వ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలనిపలువురు కోరుతున్నారు.

పార్కింగ్ సౌకర్యం కల్పించాలి..



నగరంలో వ్యాపార, వాణిజ్య సముదాయాల భవనాల్లో వాహనాలు పార్కింగ్ చేసేందుకు వీలు లేకుండా ఉన్నాయి. రోడ్డు వెంటే వాహనాలను పార్క్ చేస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్ల వెడల్పు చేయడంతో పాటు వాహనాల పార్కింగ్‌కు ప్రభుత్వ స్థలాలను వినియోగించాలి. రైల్వే స్టేషన్ రోడ్డులో వాహనం నిలిపేందుకు కూడా వీలు లేదు. వైరా రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డులో వాహనాల పార్కింగ్‌కు స్థలాలను అందుబాటులోకి తీసుకురావాలి.

– వై.విక్రమ్, సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి

ప్రత్యేక స్థలాలు అవసరమే..

నగరంలోపార్కింగ్ కష్టాలకు పరిష్కారం కోసంనిపుణులుపలు సూచనలు చేస్తున్నాయి. అందులోమొదటగా వాణిజ్య సముదాయాల వద్ద పెయిడ్ పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంద్వారావాహనాలు క్రమబద్ధంగా ఒకే చోట పార్క్ చేయబడతాయి. రెండోది రద్దీగా ఉండే ప్రాంతాల్లో మల్టీలెవల్ పార్కింగ్ స్థలాలను నిర్మించడం, పార్కింగ్ ఉండేలాడిజైన్ చేసినభవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలి.అధికారులు దీనిపై దృష్టి సారిస్తే నగరంలో సాధారణ జీవనం సాధ్యమవుతుందని పేర్కొంటున్నారు. గతంలో కేఎంసీ అధికారులు రైల్వేస్టేషన్ వద్ద మల్టీ లెవల్ పార్కింగ్ స్థలం నిర్మించాలని భావించారు. ఆ స్థలం ఇతర అవసరాలకు కేటాయించడంతో ప్రతిపాదన మూలనపడింది. ఇక వైరా రోడ్డులో పాత చేపల మార్కెట్ వద్ద పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని భావించినా అది ఆదిలోనే నిలిచిపోయింది.


ఖాళీగా ఉంటున్న కేఎంసీకి చెందిన స్థలం

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాత వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి చండీహోమం, కుంకుమార్చన తదితర పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


కామేపల్లి: గాయత్రీదేవి అవతారంలో అమ్మవారు


ఖమ్మంరూరల్: మంగళగౌరీ దేవిగా మారెమ్మతల్లి


కూసుమంచి: పూజలో పాల్గొన్న భక్తులు


ఖమ్మంగాంధీచౌక్: జమ్మిబండలో గోపూజ..

నియామకాలు

జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాధిక్ అహ్మద్


సాధిక్ అహ్మద్

ఖమ్మం మామిళ్లగూడెం: జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఖమ్మానికి చెందిన సాధిక్ అహ్మద్ నియమితులయ్యారు. ఈమేరకు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాధిక్‌అహ్మద్ మాట్లాడుతూ.. జమాతే ఇస్లామీ హింద్ లక్ష్యాలను ప్రజలకు చేరవేస్తానని తెలిపి కృతజ్ఞతలు తెలిపారు.

కేజీకేఎస్ జిల్లా కార్యదర్శిగా కరుణాకర్


కొండం కరుణాకర్

ఖమ్మంరూరల్: తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గోళ్లపాడుకు చెందిన కొండం కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరిగిన జిల్లా మహాసభలో ఆయనను ఎన్నుకుని అభినందించారు. గీతకార్మికులకు ప్రభుత్వం రక్షణ కిట్లు మంజూరు చేయాలని, 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్ అందించాలని, బెల్ట్ దుకాణాలను ఎత్తివేయాలని, ఈత, తాటి చెట్ల పెంపకానికి ప్రభుత్వం సహకారం అందించాలని తెలిపారు.

రాష్ట్ర కమిటీలో ముగ్గురికి స్థానం

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీలో ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురికి అవకాశం దక్కింది. ఈ నెల 20, 21 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర మహాసభలలో నగరానికి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వై.విక్రమ్, రాష్ట్ర కోశాధికారిగా ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శిగా రామదాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మా విష్ణు, కల్యాణం వెంకటేశ్వరరావుతో పాటు శీలం నరసింహారావు, చలమాల విఠల్‌రావు, రమ్య, మల్లూరు చంద్రశేఖర్, ముధం శ్రీనివాస్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పీఆర్‌టీయూ ఉపాధ్యక్షుడిగా 'గుడిపుడి '


శ్రీనివాసరావు

ఖమ్మం సహకారనగర్: పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడిపుడి శ్రీనివాసరావు ఎన్నిక కాగా.. ఆయనను నగరంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో బాధ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మాజీ అధ్యక్షుడు మొత్కూరి మధు, యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్న శ్రీనివాసరావును జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాయల నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్‌లతో పాటు వెంకన్న, కేశవరావు, వెంకటేశ్వర్లు, మోహన్‌దాస్ పాల్గొన్నారు.

ఖమ్మం డీఎం బాధ్యతల స్వీకరణ


మేడా శివప్రసాద్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం డిపో మేనేజర్‌గా మేడా శివప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబాబాద్ డిపో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈమేరకు డిపో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కోశాధికారికి సన్మానం..


వాసుదేవరావును సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ బీజేపీ రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు చేపట్టిన దేవకి వాసుదేవరావును వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా నాయకులు మంగళవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి భద్రయ్య, టి.సంతోష్ చక్రవర్తి, నూకల రామచంద్రమూర్తి, వందనపు సామ్రాట్, వందనపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలి


సమీక్షలో మాట్లాడుతున్న రాజశేఖర్‌గౌడ్

నేలకొండపల్లి: ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పుల సంఖ్య మరింత పెంచాలని జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కె.రాజశేఖర్‌గౌడ్ సూచించారు. నేలకొండపల్లి, బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఐసీడీఎస్ సిబ్బందితో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆతర్వాత ఆక్రమణకు గురైన ఆస్పత్రి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని, 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ చందునాయక్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎల్.రమేష్, వైద్యాధికారులు మంగళ, శ్రావణ్‌కుమార్, ఎండీ.సన, బి.గౌతమ్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ రత్నకుమారి, సూపర్‌వైజర్ నాగమణి పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్య రక్షణకు కృషి

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడు, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణుల ఆరోగ్య రక్షణకు వైద్య సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ చందు నాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక సీహెచ్‌సీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణుల సురక్షిత ప్రసవాల కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించాల్సిన అవసరాన్ని వైద్యాధికారులు వివరించారు. త్వరలోనే అల్ట్రా సౌండ్ స్కాన్, ఎక్స్‌రే యంత్రాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపాఉషాశ్రీ, సీడీపీఓ కవిత, వైద్యులు బోడ వసుంధర, అవినాష్, వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు

ఖమ్మంమయూరిసెంటర్: కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని సంఘ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఖమ్మంలో సంఘ జిల్లా బాధ్యుడు బోడపట్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. ఐక్య పోరాటాలు చేస్తూ హక్కులను కాపాడుకోవడంతో పాటు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సభలో సంఘ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బోడపట్ల సుదర్శన్, కొండం కరుణాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మేయర్, కమిషనర్ శుభాకాంక్షలు


మేయర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మహాసభలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి ఉపేందర్, నక్కెరకంటి కృష్ణలు మంగళవారం మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి తాటి నాగరాజు, కోశాధికారి గుండ్ల మహేష్, జిల్లా సమితి సభ్యురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబసభ్యుల చెంతకు.. మతిస్థిమితం లేని వ్యక్తి

ఖమ్మంఅర్బన్: నగరంలోని 2వ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 19న రాత్రి ఓ మతిస్థిమితం లేకుండా ఓ వ్యక్తి తిరుగుతుండగా స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని అన్నం ఫౌండేషన్ సమక్షంలో ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆతర్వాత కోలుకున్నాక తన పేరు నరేష్ అని, తండ్రి ఉధవ్ దివాటి వర్, మంజెగాన్ గ్రామం, గడిచిరోల్ జిల్లా, మహారాష్ట్రగా వివరించారు. దీంతో ఆయన కుటుంబసభ్యులకు ఫోన్ చేసి టూ టౌన్ సీఐ బాలకృష్ణ సమక్షంలో కుటుంబ సభ్యులైన రామకృష్ణ, లక్ష్మణ్ పాలక్ వార్ రవీంద్ర, శివరాం, గడ్డిల్ వార్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం


కార్యక్రమంలో మాట్లాడుతున్న సరళ, భారతి

ఖమ్మం మామిళ్లగూడెం: మహిళా హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి అన్నారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవనంలో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యాన మహిళా హక్కులు కోసం పోరాడిన పోరాటాల ప్రతిబింబిస్తూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హింసలపై ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా గ్రామగ్రామాన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ మాట్లాడుతూ.. మహిళలకు బతుకమ్మ చీరల పంచడం కాదని, ఆడవాళ్ల బ్రతుకులు మారేలా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక నాగ సులోచన, ప్రభావతి, కరుణ, రజిత, అజిత, కుమారి, అమరావతి, పద్మ, ప్రమీల, బీబీ, రమ, అరుణ, ఫరీదా, లక్ష్మి, వసుంధర, రచన, చరణ్య, కోటేశ్వరి, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

'ముద్దపప్పు' సంబరం..

బతుకమ్మ సంబరాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను మహిళలు సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. అలాగే పలు ప్రైవేట్ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం సమీప చెరువులు, కాల్వల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంగాంధీచౌక్: బ్యాంక్ కాలనీలో బతుకమ్మ సంబరాలు


ఖమ్మంగాంధీచౌక్: 56వ డివిజన్ విజయ్‌నగర్ కాలనీలో బతుకమ్మలను తీసుకొస్తున్న మహిళలు


ఖమ్మం సహకారనగర్: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విన్‌ఫీల్డ్ డైరెక్టర్లు పుల్లారావు, శ్రీకాంత్, కిషోర్


ఖమ్మం సహకారనగర్: ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు


ఖమ్మంగాంధీచౌక్: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో


కామేపల్లి: పీహెచ్‌సీలో..

ఎలుకల మందు తాగానంటూ వివాహిత వీడియో

నేలకొండపల్లి: కుటుంబ సభ్యుల వేధింపులు తట్టుకోలేక ఎలుకల మందు తాగానని ఓ వివాహిత సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియో వైరల్‌గా మారింది. మండల కేంద్రానికి చెందిన సదరు వివాహిత ఆస్తుల విక్రయం విషయమై కుటుంబీకులతో గొడవ జరిగినట్లు సమాచారం. ఆపై ఆమె ఎలకల మందు తాగానంటూ మంగళవారం వీడియో విడుదల చేసింది. బాధ్యులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరిన ఆమె, సాయంత్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియరాలేదు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ

ఖమ్మం అర్బన్: ఖమ్మం – వైరా ప్రధాన రహదారిపై వెలుగుమట్ల పార్క్ సమీపంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టింది. వెలుగుమట్ల పార్క్ సమీపాన యూటర్న్ తిరుగుతున్న ద్విచక్ర వాహనాన్ని ఖమ్మం వైపు వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టగా.. బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. అయితే, ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రుల వివరాలు తెలియరాలేదు.

కళాకారులకు బహుమతులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలో తెలంగాణ మొగిలి సేవా సమితి ఆధ్వర్యాన చేపట్టిన నవ్వుతూ – నవ్విస్తూ కార్యక్రమాలకు తెలంగాణ కళాకారుల బృందం బహుమతులు అందించింది. మంగళవారం జెడ్పీసెంటర్‌లో సత్యసాయి సాయి ట్రస్టు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని శ్రీ జయవిలాసిని డెవలపర్స్ అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు ప్రారంభించగా.. కళాకారులు ప్రదర్శనగా భక్త రామదాసు కళాక్షేత్రానికి చేరుకొని ఆటపాటలతో సందడి చేశారు. జేవీడీ అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు, బాగం శ్రీనివాస్ కొండయ్య యాదవ్, సునీల్‌కుమార్, టీవీ రాజు, రామకృష్ణారెడ్డి, జేవీడీ బ్రదర్స్ రమేష్, కృష్ణారావు, ఆకుమయ్య, జేవీడీ మేనేజర్ ఖాజామియా పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో ముగిసిన వర్క్‌షాపు

ఖమ్మం సహకారనగర్: ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ సర్వీస్‌నౌ సర్టిఫికేషన్ ఐదు రోజుల శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయని ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులకు ఎం.నోవా పర్యవేక్షణలో సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్, అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ధాత్రి, అకడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఏ.వీ.వీ.శివప్రసాద్, జె.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

దాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా యర్రబోయిన సత్యనారాయణ, తండ్రి: లింగయ్య (లేటు) కొత్తగూడెం, 15వ డివిజన్, ఖమ్మం నివాసిని. తేది: 20-08-2025న నాయొక్క ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం. (5393/2018 డి. 14-05-2018) తీసుకొని నాయొక్క బైక్ మీద నా ఇంటివద్ద నుండి ఖమ్మం బస్టాండ్‌కు వెళుతున్న మార్గమధ్యంలో నాయొక్క ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. దొరికిన వారు సంప్రదించగలరు. ఫోన్: 79936 79826

దాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా పేరం వెంకన్న, తండ్రి: వల్లెక్కయ్య కొత్తగూడెం, 14వ డివిజన్, ఖమ్మం నివాసిని. తేది: 01-09-2025న సాయంత్రం 4:00గం॥ల సమయంలో నాయొక్క ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. (423/1999 డి. 08-02-1999) తీసుకొని ఆటోలో ఖమ్మం బస్టాండ్ దగ్గరకు వెళుతుండగా నాయొక్క ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు. ఫోన్: 91772 36411